

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | మంగళవారం 27 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 36 | పేజీలు : 04, వెల రూ.2

అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు



- స్థానిక సంస్థల ఏకగ్రీవాలపై షర్మిల ఫైర్
- కూటమి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని విమర్శ
- ఈసీ, పోలీసు వ్యవస్థలను కూటమి నిర్వీర్యం చేసిందని వ్యాఖ్య
- ఏకగ్రీవ ఫలితాలను నిలిపివేసి, విచారణ జరపాలని డిమాండ్
- గత ప్రభుత్వం చేసిన తప్పులనే కూటమి పునరావృతం చేస్తోందని ఆగ్రహం

రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో నమోదైన ఏకగ్రీవాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా 2లో

- ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ 40వ వార్షికోత్సవం.. సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు
- అర్ణబ్ తుపాను ముప్పు నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని అధికారులకు స్పష్టమైన ఆదేశం
- బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు, ఏపీ తీరానికి రెడ్ అలర్ట్ జారీ
- తీరప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కలెక్టర్లకు సూచన
- రూబీ జూబ్లీ జరుపుకుంటున్న సిబ్బంది, విద్యార్థులకు అభినందనలు
- వైద్యం వృత్తి కాదు, ప్రాణాలు కాపాడే పవిత్ర బాధ్యత అని వ్యాఖ్య
- సాంకేతికతకు మానవత్వం తోడైతే వైద్యానికి మరింత విలువ అని పేర్కొన్న సీఎం
- వర్సిటీ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష

ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి

నష్టం జరగకూడదు

అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన 'అర్ణబ్' తుపాను ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశారు. తుపాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని ఆయన స్పష్టం చేశారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మిగతా 2లో

'నాకు వైఎస్ జగన్ అంటే ఆ భయాన్ని మించిన ధైర్యం'



- టీడీపీకి చెందిన వారు మానం, మర్యాద, సిగ్గు ఏమీ లేకుండా తిరుగుతిన్నారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మండిపడ్డారు.
- '116 సంవత్సరాలు చరిత్ర కలిగిన ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, అన్ని వార్డు కౌన్సిలర్లు ఏకగ్రీవం అవడం ఇదే మొదటిసారి.

ప్రొద్దుటూరు: టీడీపీకి చెందిన వారు మానం, మర్యాద, సిగ్గు ఏమీ లేకుండా తిరుగుతిన్నారని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మండిపడ్డారు. మిగతా 2లో

రాహుల్ గాంధీకి కోర్టులో భారీ ఊరట.. అమిత్ షా కేసులో కీలక తీర్పు!

- అమిత్ షాపై వ్యాఖ్యల కేసులో రాహుల్ నిర్దోషిగా తీర్పు
- రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం కాదని కోర్టు స్పష్టీకరణ
- 2018 కర్ణాటక ఎన్నికల ప్రచారంలో ఈ వ్యాఖ్యలు
- బీజేపీ నేత విజయ్ మిశ్రా ఫిర్యాదుతో విచారణ
- 2023లో కోర్టుకు హాజరై బెయిల్ పొందిన రాహుల్



కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కోర్టులో ఊరట లభించింది. 2018లో కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన పరువునష్టం కేసులో ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. రాహుల్ చేసిన వ్యాఖ్యలు పరువునష్టం కలిగించేలా లేవని కోర్టు స్పష్టం చేసింది. మిగతా 2లో

ప్రస్తుతానికి ఇరాన్‌పై దాడి లేదు

- ఇరాన్‌పై సైనిక దాడులకు తాత్కాలిక విరామం
- ఒప్పందమా, సైనిక చర్యా అనేది ఇంకా నిర్ణయించలేదన్న ట్రంప్
- మధ్యవర్తులుగా ఖతార్, పాకిస్థాన్ దౌత్య ప్రయత్నాలు
- కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద కొనసాగుతున్న ఉద్రిక్తతలు



అమెరికా-ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌పై మిగతా 2లో

ఏబీ వెంకటేశ్వరరావుపై వ్యక్తిగత విమర్శలు చేయను



- అలాంటి మాటలు నేను చెప్పను: వంగవీటి రాధా కీలక వ్యాఖ్యలు
- విజయవాడ మేయర్ బరిలో వంగవీటి రాధా, ఏబీ వెంకటేశ్వరరావు
- నగరాభివృద్ధి కోసం ఏబీవీ సలహాలు తీసుకుంటానన్న వంగవీటి
- రాధాతో తనకు 20 ఏళ్ల నుంచి పరిచయం ఉందన్న ఏబీవీ

విజయవాడ నగర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యాలని కూటమి మేయర్ అభ్యర్థి వంగవీటి రాధా స్పష్టం చేశారు. నగరంలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇబ్బంది పడకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామన్నారు. రాజకీయ ప్రత్యర్థి అయిన ఏబీ వెంకటేశ్వరరావు అనుభవాన్ని గౌరవిస్తానని, నగరాభివృద్ధికి ఆయన ఇచ్చే మంచి సూచనలు తప్పక స్వీకరిస్తానని తెలిపారు. నెరవేర్చలేని హామీలు ఇచ్చి ప్రజలను మిగతా 2లో

- 152 మీటర్లకు పెంచాలని తెలంగాణ ప్రతిపాదన
- అధ్యయనానికి అధికారుల కమిటీ ప్రతిపాదన
- రెండు లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం
- ముంపు భూములకు పరిహారం చెల్లిస్తామని హామీ
- తెలంగాణకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రతిష్టంభనను తొలగించే దిశగా ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది.
- తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయింది.
- ఈ సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచడం, నీటి లభ్యత, ముంపు ప్రభావం, విద్యుత్ వ్యయం తగ్గింపు తదితర సాంకేతిక అంశాలపై ఇరు రాష్ట్రాల నేతలు సమగ్రంగా చర్చించారు.

తుమ్మిడిహెట్టిపై తెలంగాణ, మహారాష్ట్ర

అధికారులతో కమిటీ

తుమ్మిడిహెట్టి ఎత్తు పెంపుపై ఫడ్నవీస్ సానుకూలం



తెలంగాణకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ ప్రతిష్టంభనను తొలగించే దిశగా ముంబైలోని సహ్యాద్రి ప్రభుత్వ అతిథి గృహంలో అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది.తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయింది. ఈ సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇరు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సరిహద్దుల్లో ప్రాణహిత నదిపై ప్రతిపాదించిన తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచడం, నీటి లభ్యత, ముంపు ప్రభావం, విద్యుత్ వ్యయం తగ్గింపు తదితర సాంకేతిక అంశాలపై ఇరు రాష్ట్రాల నేతలు సమగ్రంగా చర్చించారు. సమావేశం ప్రారంభంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మిగతా 2లో

అధికారానికి దూరమవడంతో

కాంగ్రెస్‌లో అసహనం



- ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు
- ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు
- తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. మిగతా 2లో

చెస్ క్రీడాకారుడు గ్రాండ్‌మాస్టర్ లలిత్ బాబుకు వైఎస్ జగన్ అభినందనలు

సింధు, హంపిలకు వైఎస్ జగన్ అభినందనలు

- మహర్షి వాల్మీకికి వైఎస్ జగన్ నివాళులు
- మహర్షి వాల్మీకి జయంతి వేడుకల సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదికవికి ఘనంగా నివాళులర్పించారు.
- భారత మహిళా క్రీడాకారిణులు కోనేరు హంపి, పీవీ సింధుకు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 'ఎక్స్' వేదికగా అభినందనలు తెలిపారు.



మహర్షి వాల్మీకి జయంతి వేడుకల సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదికవికి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'సత్యం, ధర్మం, న్యాయం, మానవీయ విలువల ఔన్నత్యాన్ని రామాయణ మహాకావ్యం ద్వారా ప్రపంచానికి చాటిచెప్పిన మిగతా 2లో

తెలంగాణ నా గోత్రం... సిరిసిల్ల కులం.. మీరుపెట్టిన భిక్షతోనే ఇంతదాక ఎదిగిన..



తెలంగాణ తన గోత్రమని, సిరిసిల్ల నా కులమని, రాజకీయ భిక్ష పెట్టిన సిరిసిల్ల ప్రజలను ఏనాటికి మరువబోనని, మీరిచ్చిన ఆశీర్వాదం.. కేసీఆర్ ప్రోత్సాహంతోనే ఇంతదాక వచ్చానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు.

తెలంగాణ తన గోత్రమని, సిరిసిల్ల నా కులమని, రాజకీయ భిక్ష పెట్టిన సిరిసిల్ల ప్రజలను ఏనాటికి మరువబోనని, మీరిచ్చిన ఆశీర్వాదం.. కేసీఆర్ ప్రోత్సాహంతోనే ఇంతదాక వచ్చానని మిగతా 2లో

'అర్ణబ్' తుపానుపై వదంతులు నమ్మొద్దు.. అప్రమత్తతో గండం నుంచి బయటపడదాం

బంగాళాఖాతంలో 'అర్ణబ్' తుపాను

- రేపటికి అతి తీవ్ర తుపానుగా మారనున్న వైనం
- అక్టోబర్ 28న బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశం
- ఏపీ, దక్షిణ ఒడిశా తీరాలకు రెడ్ అలర్ట్ జారీ
- గంటకు 140 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ప్రమాదం
- రైతులు, మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచన



బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం నేడు తుపానుగా మారింది. ఈ తుపానుకు 'అర్ణబ్' అని నామకరణం చేశారు. 'అర్ణబ్' తుపాను ఏపీ దిశగా వస్తోందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. మిగతా 2లో

రాహుల్ గాంధీకి కోర్టులో భారీ ఊరట.. అమిత్ షా కేసులో కీలక తీర్పు!

సోమవారం తీర్పు వెలువడిన సమయంలో రాహుల్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు.2018లో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో బెంగళూరులో జరిగిన సభలో అమిత్ షాపై రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న వ్యక్తిపై హత్య కేసు ఆరోపణలున్నాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు అమిత్ షా ప్రతిష్ఠకు భంగం కలిగించాయని ఆరోపిస్తూ బీజేపీ నేత విజయ్ మిశ్రా అదే ఏడాది ఆగస్టు 4న సుల్తాన్‌పుర్ కోర్టులో ఫిర్యాదు చేశారు. దీంతో రాహుల్‌పై క్రిమినల్ పరువునష్టం కేసు నమోదైంది. ఈ కేసులో విచారణకు హాజరు కావాలని 2023లో కోర్టు రాహుల్‌ను ఆదేశించింది. అనంతరం ఆయన కోర్టుకు హాజరై బెయిల్ పొందారు. రాహుల్ ప్రసంగానికి సంబంధించిన వాయిస్ నమూనాను పోల్చాలని ఫిర్యాదుదారు కోరినా, దిగువ కోర్టు ఆ అభ్యర్థనను తిరస్కరించింది. ఆ నిర్ణయాన్ని సవాలు చేస్తూ చేసిన పిటిషన్లను కూడా పైకోర్టులు కొట్టివేశాయి. తాజాగా తుది తీర్పు వెలువరిస్తూ రాహుల్ వ్యాఖ్యలు పరువునష్టం పరిధిలోకి రావని కోర్టు పేర్కొంది.

ప్రస్తుతానికి ఇరాన్‌పై దాడి లేదు

తక్షణ సైనిక దాడుల విషయంలో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నట్లు ఆయన సంకేతాలిచ్చారు. అయితే, ఈ వివాదాన్ని దౌత్యపరమైన ఒప్పందం ద్వారా పరిష్కరించాలా? లేక సైనిక చర్యతో ముగింపు పలకాలా? అనే అంశంపై ఇంకా ఎటువంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో యుద్ధ మేఘాలు ప్రస్తుతానికి కొంతమేర తొలగినప్పటికీ, అటు దౌత్యపరమైన, ఇటు సైనికపరమైన అవకాశాలు రెండూ అందుబాటులోనే ఉన్నట్లు స్పష్టమవుతోంది.ప్రస్తుత పరిస్థితుల్లో ఇరు దేశాల మధ్య ప్రత్యక్ష చర్చలు నిలిచిపోయినప్పటికీ, ఖతార్, పాకిస్థాన్ వంటి దేశాల మధ్యవర్తిత్వంతో దౌత్యపరమైన సంప్రదింపులు సాగుతున్నట్లు ఇరాన్ వర్గాలు వెల్లడించాయి. అయితే, అమెరికా విధించిన షరతులను ఇరాన్ తోసిపుచ్చింది. ఈ నేపథ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలను చల్లార్చేందుకు ఖతార్, పాకిస్థాన్ ప్రతినిధులు ఇరాన్‌లో పర్యటిస్తున్నారు.ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి వద్ద ప్రస్తుతం తీవ్ర ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేస్తే, జలసంధిని తిరిగి తెరిచేందుకు తాము సిద్ధమని ఇరాన్ రాయబారి సంకేతాలు పంపినట్లు సమాచారం. అయితే, ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్‌కు అనుబంధంగా ఉన్న మీడియా ఈ వార్తలను ఖండించింది. వెరసి, ఆ ప్రాంతంలో అనిశ్చితి కొనసాగుతూనే ఉంది.

ఏబీ వెంకటేశ్వరరావుపై వ్యక్తిగత విమర్శలు చేయను

మోసం చేయబోనని, విశ్వసనీయతకే కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు.మరోవైపు, ఏబీ వెంకటేశ్వరరావు కూడా రాధాతో తనకు 20 ఏళ్ల పరిచయం ఉందని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయబోనని ప్రకటించారు. తమ మధ్య పోటీ రాజకీయపరమైనదే కానీ, వ్యక్తిగతం కాదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య జరిగిన ఆత్మీయ పలకరింపు.. ఎన్నికల వాతావరణంలో హుందాతనాన్ని నింపింది. నవంబర్ 1న మేయర్ ఎన్నికకు పోలింగ్ జరగనుండగా, ఫలితంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.బెజవాడ మేయర్ పీఠం కోసం ఎన్డీయే కూటమి నుంచి వంగవీటి రాధా, వామపక్షాలు-కాంగ్రెస్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, వైసీపీ నుంచి మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి మధ్య త్రిముఖ పోరు నెలకొన్న విషయం తెలిసిందే.విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (ఎవీజ) ఎన్నికల ప్రచారంలో కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ తన దూకుడును పెంచారు. నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రజలతో మమేకమవుతున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తన ప్రధాన లక్ష్యం విజయవాడ నగర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణ, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమేనని రాధాకృష్ణ స్పష్టం చేశారు. నగరంలో ఏ కుటుంబం కూడా శాంతిభద్రతల సమస్యల వల్ల ఇబ్బందులు పడకూడదు. ప్రశాంత వాతావరణంలో అందరూ జీవించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. పోటీలో ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావుపై మాట్లాడటం ఆసక్తికరంగా మారింది. 'ఏబీ వెంకటేశ్వర రావు నాకు కేవలం రాజకీయ ప్రత్యర్థి మాత్రమే. ఆయన అనుభవాన్ని గౌరవిస్తాను. విజయవాడ నగర అభివృద్ధికి ఆయన అందించే మంచి సలహాలు, సూచనలను ఖచ్చితంగా స్వీకరిస్తాను' అని రాధా వెల్లడించారు.రాజకీయాల్లో విశ్వసనీయత ముఖ్యమని స్పష్టం చేసిన రాధాకృష్ణ.. ఆచరణలో సాధ్యం కాని హామీలను ఇవ్వనని, నెరవేర్చగలిగే వాగ్దానాలనే ప్రజల ముందుకు తీసుకెళ్తానని స్పష్టం చేశారు. 'ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకే రాజకీయం. ఆ తర్వాత ప్రజలందేరూ ఒకటి. అందరి సహకారంతో విజయవాడను రాష్ట్రంలోనే మోడల్ నగరంగా తీర్చిదిద్దుతాం' అని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో టీడీపీ, బీజేపీ శ్రేణుల నుంచి లభిస్తున్న పూర్తి ప్రతిస్పందనపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడిన నేతలను, ఆశావహులను, కొంత అసంతృప్తితో ఉన్న నాయకులను కలుపుకుని ముందుకు వెళ్తామని, వారికి భవిష్యత్తులో సముచిత గుర్తింపు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మొత్తంగా, అనుభవజ్ఞుల సలహాలు తీసుకుంటూనే.. స్పష్టమైన ప్రణాళికలతో ప్రజాక్షేత్రంలోకి దూసుకెళ్తున్న వంగవీటి రాధా వ్యాఖ్యలు విజయవాడ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం

ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.సర్ ప్రక్రియతోపాటు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఇతర అంశాలపై కాంగ్రెస్, ఇండి కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాష్ట్ర బీజేపీ నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. 'ప్రజాస్వామ్యాన్ని రక్షి ద్దాం. విద్రోహులను తరిమికొడదాం' అనే నినాదంతో ప్రజ ల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. విపక్షాల ప్రచారాన్ని ఎండగడుతూ వివిధ రూపాల్లో నిరసనలు, అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని తీర్మానించింది. ఇందులో భాగంగా నవంబర్ 1న హైద రాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆధ్వర్యంలో మహా పాదయాత్ర, దాని ముగింపుగా బహిరంగసభ నిర్వహించనున్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్యనేతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. శుక్రవారం నుంచి నవంబర్ 3 వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రజలను చైతన్యపరిచేలా అవగా హన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు రాంచందర్ రావు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుపుతున్న ప్రచారానికి విదేశాల నుంచి నిధు లు వస్తున్న తీరు, కొన్ని వర్గాలు కావాలనే పనిగట్టుకుని పదేపదే తప్పుడు ప్రచారాన్ని చేయడాన్ని, వీటి వెనక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశా లను ప్రజలకు వివరించనున్నట్టు 'సాక్షి'కి రాంచందర్‌రావు తెలి పారు.

అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు

ఇవి ప్రజల ఆమోదంతో జరిగిన ఏకగ్రీవాలు కావని, అధికార మదంతో కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార కూటమి అరాచకాలకు ఈ ఏకగ్రీవాలు నిదర్శనమని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తీవ్రంగా విమర్శించారు.షర్మిల తన ప్రకటనలో, "రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను 'కూటమి కమిషన్'గా మార్చారు. నడిరోడ్డుపై రాజ్యాంగాన్ని ఖూనీ చేసి, పోలీసు వ్యవస్థను బానిసగా మార్చి, ప్రతిపక్ష అభ్యర్థుల పత్రాలు చించివేసి, వారిని భయభ్రాంతులకు గురిచేశారు. రక్తపాతంతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన ఘనత కూటమి పార్టీలది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 16 మున్సిపాలిటీలు, 639 వార్డులు, 4 జెడ్పీటీసీలు, 32 ఎంపీటీసీ స్థానాల్లో జరిగినవి ఏకగ్రీవాలు కాదని, కూటమి సృష్టించిన భయోత్పాతానికి నిదర్శనాలని ఆమె అన్నారు. ఇది ప్రభంజనం కాదని, కూటమి రాజకీయ నిస్తేజమని అభివర్ణించారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలుస్తూ షర్మిల, కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. "ఆనాడు వైసీపీ చేసిందని నేడు మీరు చేస్తారా? వాళ్లు గడ్డి తిన్నారని, మీరు అదే తింటారా? కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదా? బలవంతపు ఏకగ్రీవాల పేరుతో ఈ విచక్షణా రాహిత్యం ఎందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ బలవంతపు ఏకగ్రీవాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన షర్మిల డిమాండ్ చేశారు. ఏకగ్రీవాల ఫలితాలను నిలిపివేసి, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల హక్కులను కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. స్థానిక సంస్థల్లో జరుగుతున్నవి ఏకగ్రీవాలు కావు.. అధికార మదంతో కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు. ఇవి ప్రజా ఆమోదం కాదు.. కూటమి పార్టీల అరాచకానికి నిదర్శనం.

' నాకు వైఎస్ జగన్ అంటే ఆ భయాన్ని మించిన ధైర్యం'

వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో రాచమల్లు శివప్రసాదరెడ్డి సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు."116 సంవత్సరాలు చరిత్ర కలిగిన ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్, అన్ని వార్డు కౌన్సిలర్లు ఏకగ్రీవం అవడం ఇదే మొదటిసారి. ఒక మున్సిపల్ చైర్మన్,52 మంది కౌన్సిలర్లు,33 మంది ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీని ఏకగ్రీవం చేసుకున్నారు. ఎలక్షన్ కమిషన్, పోలీసు శాఖ, కలెక్టర్, స్క్రూటినీ అధికారులు తప్పు చేశారు. రాజుపాలెం జడ్పీటీసీకి నామినేషన్ వేసిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని పట్టుకొని నామినేషన్ విత్ డ్రా చేయించడం కోసం టీడీపీ రౌడీలు, పోలీసులు వేటాడుతున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకులకు, ఓటు వేసే ప్రజలకు కిక్కు లేదు. గెలిచిన వారిలో కూడా ఆనందం లేదు. గెలిచిన వారు శవాల ముఖాలు వేసుకొని డిక్లరేషన్ ఫామ్‌లు తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు నిర్వహించిన ప్రభుత్వ అధికారులకు మాత్రం ఫుల్ కిక్కు వచ్చింది. 84 మంది అధికారులు ఎన్నికల విధులలో పాల్గొన్నారు. ఎలక్షన్ ఆఫీసర్‌కు లక్ష రూపాయలు, అడిషనల్ ఎలక్షన్ ఆఫీసర్‌కు 75 వేల రూపాయలు, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్‌కు 75 వేల రూపాయలు, వీఆర్వోకు 50 వేల రూపాయలు, సచివాలయ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగికి 25 వేల రూపాయలు, కెమెరామన్‌కు 20 వేల రూపాయలు మొత్తం 3 లక్షల 45 వేల రూపాయలు ఇచ్చారు" అని తెలిపారు.అధికారులు డబ్బు కోసం ఈ తప్పు పనిచేయలేదని.. అధికారానికి భయపడి తప్పు చేశారని రాచమల్లు తెలిపారు. "ఎన్నికలు జరిగిన పది రోజులలో టీడీపీ వారు కూర్చోమంటే కూర్చున్నందుకు, లెమ్మంటే లేచినందుకు మున్సిపల్ కమిషనర్‌కు 25 లక్షల రూపాయలు డబ్బులు ఇచ్చారు. కానిస్టేబుల్ కు 5 వేల రూపాయలు, ఏఎస్ఐ,స్టేషన్ రైటర్ కు పదివేల రూపాయలు, ఎస్సైకి లక్ష రూపాయలు, సీఐకి రెండు లక్షల రూపాయలు ఇచ్చారని ప్రజలు అనుకుంటున్నారు.

తుమ్మిడిహెట్టిపై తెలంగాణ, మహారాష్ట్ర అధికారులతో కమిటీ

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, గిరిజనుల ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రస్తావిస్తూ.. 1975లో జలగం వెంగళరావు, ఎస్.బి. చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి ఐదు దశాబ్దాలుగా జరుగుతున్న ప్రయత్నాలను గుర్తుచేశారు. 2016లో కుదిరిన 148 మీటర్ల ఒప్పందం వల్ల తెలంగాణ తాగు, సాగునీటి అవసరాలు తీరవని, 152 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తేనే గ్రావిటీ ద్వారా సహజసిద్ధంగా నీటిని తరలించి విద్యుత్ భారాన్ని తగ్గించవచ్చని స్పష్టం చేశారు. అలాగే, ప్రాజెక్టు నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు ఆ రాష్ట్ర నిబంధనలు, పాలసీ ప్రకారమే తెలంగాణ ప్రభుత్వం పరిహారం చెల్లించడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని ఆయన తేల్చిచెప్పారు.పూర్వ హైదరాబాద్ సంస్థానం కాలం నుంచి తెలంగాణ, మహారాష్ట్రల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధాలను గుర్తుచేశారు. కొమురం భీమ్ సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాట కాలం నుంచి ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీలు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా అడుగులు వేయాలని కోరారు. అలాగే, ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయం అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు రవాణా, ఆర్థికాభివృద్ధి పరంగా ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. తుమ్మిడిహెట్టి కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, రెండు రాష్ట్రాలను భౌతికంగా, మానసికంగా అనుసంధానించే వారధిగా నిలుస్తుందని పేర్కొంటూ ప్రాజెక్టుకు సహకరించాలని ఫడ్నవీస్‌ను కోరారు.తెలంగాణ ప్రతిపాదనలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎంతో సానుకూలంగా స్పందించారు. తెలంగాణతో, ముఖ్యంగా ఆదిలాబాద్ ప్రాంతంతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, తన అమ్మమ్మ కూడా తెలుగు మాట్లాడతారని ఆయన ఆప్యాయంగా గుర్తుచేసుకున్నారు. మహారాష్ట్ర ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం కలగనంత వరకు 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ నీటి అవసరాలకు జాతీయ ప్రయోజనాల దృష్ట్యా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని, పొరుగు రాష్ట్రాలతో గతంలోనూ వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకున్న సంప్రదాయం మహారాష్ట్రకు ఉందని తెలిపారు. తుమ్మిడిహెట్టి విషయంలో కేంద్ర జల సంఘం తన పరిధిలో సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందని పేర్కొన్నారు.ఈ క్రమంలో తదుపరి కార్యాచరణ కోసం ఇరు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారులతో కూడిన సంయుక్త కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఫడ్నవీస్ ప్రతిపాదించారు. ఈ కమిటీ బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూముల విస్తీర్ణం, పరిహారం, ప్రత్యామ్నాయాలపై సమగ్ర అధ్యయనం చేసి నిర్దిష్ట కాలపరిమితిలో నివేదిక అందించనుంది. అనంతరం రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులు, సాంకేతిక నిపుణులు తదుపరి సమావేశాలు నిర్వహించి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లేందుకు పక్కా ప్రణాళికను సిద్ధం చేయనున్నారు. వెనుకబడిన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సామాజిక-ఆర్థిక ఉన్నతికి తాము కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు పునరుద్ఘాటించడంతో ఈ భేటీ ఫలప్రదంగా ముగిసింది .తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల సాగునీటి కల నెరవేరే దిశగా కీలక ముందడుగు పడింది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచాలన్న తెలంగాణ ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సానుకూలంగా స్పందించారు. ఎత్తు పెంపుతో మహారాష్ట్రకు ఎలాంటి ప్రతికూల ప్రభావం ఉండకూడదని స్పష్టం చేస్తూనే.. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అయితే, బ్యారేజీ ఎత్తు పెంపుపై తుది నిర్ణయం తీసుకునే ముందు అన్ని అంశాలపై సమగ్ర అధ్యయనం చేయాల్సి ఉందని అన్నారు. ముంబైలోని సహ్యాద్రి రాష్ట్ర అతిథిగృహంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం ఫడ్నవీస్‌తో సోమవారం సమావేశమైంది. నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా ఉన్నతాధికారులు ఇందులో పాల్గొన్నారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యత, ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలు, పరిహారం వంటి అంశాలపై రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని ఫడ్నవీస్ ప్రతిపాదించారు. అవసరమైతే ప్రత్యామ్నాయాలపైనా అధ్యయనం చేయాలని సూచించారు. కేంద్ర జల సంఘం కూడా తన పరిధిలో సాంకేతిక అంశాలను పరిశీలించనుంది.

ఎక్కడా కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకూడదు

ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు.తుపాను గమనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, దాని తీవ్రతకు అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "తుపాను ప్రభావంతో కురిసే వర్షాలు, వీచే గాలులు, సంభవించే వరద ప్రవాహాల తీవ్రతను ముందుగానే అంచనా వేయాలి. గతంలో వచ్చిన తుపానుల సమాచారాన్ని విశ్లేషించి రైతులకు, ప్రజలకు నిరంతరం హెచ్చరికలు జారీ చేయాలి. ఎలాంటి నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది" అని చంద్రబాబు అన్నారు. తీరప్రాంతాల్లోని ప్రజలను వెంటనే గుర్తించి, సమీపంలోని తుపాను షెల్టర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు వర్చువల్ విధానంలో హాజరై తమ జిల్లాల్లోని పరిస్థితులను, తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరించారు.వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, 'అర్ణబ్' తుపాను అక్టోబర్ 26 అర్ధరాత్రికి తీవ్ర తుపానుగా, 27న అతి తీవ్ర తుపానుగా బలపడనుంది. అక్టోబర్ 28వ తేదీ ఉదయం బాపట్ల--విశాఖపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 115 నుంచి 125 కిలోమీటర్లు, గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీచే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ నేపథ్యంలో అక్టోబర్ 27, 28 తేదీల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని, అందువల్ల ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరప్రాంతాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.

డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 40వ వార్షికోత్సవం (రూబీ జూబ్లీ) సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రత్యేక సందర్భంలో విద్యార్థులు, అధ్యాపకులు, వైద్యులు, పరిశోధకులు, సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.దివంగత ఎన్టీ రామారావు గారి సంకల్పంతో ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం నాలుగు దశాబ్దాలుగా వైద్య విద్య, పరిశోధన, ప్రజారోగ్య రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. నాణ్యమైన విద్య ద్వారా సమాజానికి నిబద్ధత కలిగిన వైద్యులను అందించడం గర్వకారణమని అన్నారు."వైద్యం కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, ప్రాణాలను కాపాడే పవిత్రమైన బాధ్యత. సాంకేతికత వైద్యానికి శక్తిని ఇస్తే, మానవత్వం దానికి మరింత విలువను చేకూరుస్తుంది" అని ముఖ్యమంత్రి తన సందేశంలో పేర్కొన్నారు. 40 ఏళ్ల వైద్య సేవా స్ఫూర్తితో ఈ విశ్వవిద్యాలయం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. అర్ణబ్ తుఫాన్ గమనాన్ని ఎప్పటికప్పుడు అధికారులు అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. అర్ణబ్ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఈరోజు (సోమవారం) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఆర్టీజీఎస్ సహా విపత్తు నిర్వహణ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.తుఫాన్ ప్రభావానికి అనుగుణంగా ప్రజలను అప్రమత్తం చేయాలని.. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని సీఎం సూచనలు చేశారు. తుఫాన్ ప్రభావంతో కురిసే వర్షాలు, గాలుల వరద ప్రవాహాల తీవ్రతను అంచనా వేస్తూ తగిన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. గతంలో వచ్చిన తుఫాన్‌ల సమాచారాన్ని విశ్లేషిస్తూ రైతులు, ప్రజలకు ఎప్పటికప్పుడు తగిన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. తీరప్రాంతాల ప్రజలను సహాయక షెల్టర్లకు తరలించాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.'అర్ణబ్' తీవ్ర తుఫాన్ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. అక్టోబరు 28వ తేదీన బాపట్ల - విశాఖపట్నం మధ్య తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు.. గరిష్ఠంగా 140 కిలోమీటర్ల వరకు పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా తీరాలకు రెడ్ అలర్ట్ జారీ చేశామని చెప్పుకొచ్చారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని.. రైతులు పంటల సంరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పంటల కంటే ప్రాణరక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం చేశారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.ఈ మేరకు వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఘటనలపై 'అదే హింస.. అవే అబద్దాలు.. అవే అరాచకాలు..' పేరుతో ఓ బుక్‌లెట్ ను, సంబంధిత వీడియోలను ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు రాష్ట్రంలో నక్సల్స్, రాయలసీమలో ఫ్యాక్షన్ గొడవలు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే, గత ప్రభుత్వ హయాంలో ఒక రాజకీయ పార్టీయే శాంతిభద్రతలకు అతిపెద్ద సమస్యగా మారిందని విమర్శించారు.వైసీపీ హయాంలో ఫ్యాక్షనిజంతో ప్రజలు భయపడితే, 2019 తర్వాత వైసీపీ పాలనలో ఎన్నికలను అపహాస్యం చేసి, పాలనను పూర్తిగా విధ్వంసం చేశారని ఆరోపించారు. స్వయానా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన ప్రాణాలకు భయం ఉందని ఫిర్యాదు చేసే దుస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు.

చెస్ క్ర

ఎన్నికల ఫిర్యాదులను వాట్సాప్ ద్వారా తెలియజేయండి



శ్రీ సత్యసాయి జిల్లా, ప్రతినిధి దరువు న్యూస్: జిల్లాలో జరుగుతున్న మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎదుర్కొనే సమస్యలు, ఇబ్బందులు, ఫిర్యాదులను పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ప్రత్యేకంగా 9515117251 వాట్సాప్ నంబర్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో ఎవరైనా అభ్యర్థులను బెదిరించినా, వారిపై ఒత్తిడి తెచ్చినా, ఎన్నికలకు సంబంధించి ఇతర సమస్యలు ఎదురైనా వెంటనే ఈ వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా పోలీసు శాఖ అవసరమైన చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాస్తవాల ఆధారంగా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని, ఎన్నికల సంబంధిత సమస్యల పరిష్కారానికి ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం

- వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్

అనంతపురం, అక్టోబర్ 25, దరువు న్యూస్ : అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం ముమ్మరమైంది. వైసీపీ మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్, నగర సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొంటూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. అనంతపురం నగరంలోని 22, 23వ డివిజన్లలో మేయర్ అభ్యర్థి సి. రమేష్ గౌడ్, 22వ డివిజన్ కార్పొరేటర్ వైసీపీ అభ్యర్థి ఐశ్వర్య గోవింద రెడ్డి, 23వ డివిజన్ కార్పొరేటర్ వైసీపీ అభ్యర్థి వీరే చంద్రశేఖర్ బాబు లతో కలిసి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి, వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర ప్రజల



సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తూ నగరాభివృద్ధికి పనిచేస్తామని తెలిపారు. వైసీపీ అభ్యర్థుల గెలుపుతోనే నగరాభివృద్ధి సాధ్యమవుతుందని రమేష్ గౌడ్ తెలియజేశారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ కొగటం విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే చవ్వా రాజశేఖర్ రెడ్డి, నదీమ్, వెన్నపూస రవీంద్రారెడ్డి, వైవీ శివారెడ్డి, ప్రియాంక అనుదీప్ తదితర పార్టీ నాయకులు ప్రజలతో కలిసి ప్రచారం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విడివిడిగా వార్డుల్లోకి వెళ్లి, వైసీపీ విధానాలను వివరిస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికలలో మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో పాటు, వివిధ డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా రమేష్ గౌడ్ ఇప్పటికే నగరంలోని పలు డివిజన్లను సందర్శించి, స్థానికులు, మైనార్టీ మతపెద్దలతో సమావేశమై మద్దతు కోరారు. మేయర్‌గా ఎన్నికైతే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తానని ఆయన ప్రకటించారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో స్థానిక ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు

ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు పి. అరుణ్ బాబు, కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, దరువు న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో ఎన్నికల ప్రత్యేక పరిశీలకుడు పి. అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌తో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.
మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి జిల్లాలోని ధర్మవరం, హిందూపురం, కదిరి, పుట్టపర్తి, పెనుకొండ మున్సిపాలిటీలు, మడకశిర నగర పంచాయతీలోని 218 వార్డులకు నవంబర్ 1న పోలింగ్ నిర్వహించనున్నారు.ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, నవంబర్ 2న రీపోలింగ్, నవంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.ఈ ఎన్నికల్లో మొత్తం 3,85,168 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందుకోసం



458 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 101 సున్నితమైన, 59 అతి సున్నితమైన కేంద్రాలుగా గుర్తించారు. రిజర్వ్ సిబ్బందితో కలిపి 3,298 మంది సిబ్బందిని కేటాయించారు. 36 కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, 351 కేంద్రాల్లో వీడియోగ్రఫీ ఏర్పాటు చేశారు. ఎన్నికల ఫిర్యాదుల కోసం 24 గంటల కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఫోన్ నంబర్: 08555-289039. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు జిల్లాలోని 32 మండలాల్లో 32 జెడ్పీటీసీ, 397 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 27న నామినేషన్ల ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటన జరగనుండగా,



నవంబర్ 3న పోలింగ్, నవంబర్ 5న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. జెడ్పీటీసీ స్థానాలకు 316 నామినేషన్లు దాఖలు కాగా, పరిశీలన అనంతరం 234 చెల్లుబాటయ్యాయి. ఎంపీటీసీ స్థానాలకు 2,521 నామినేషన్లు దాఖలు కాగా, 1,949 చెల్లుబాటయ్యాయి. ఈ ఎన్నికల్లో 11,65,917 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. మొత్తం 1,320 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వీటిలో 469 సున్నితమైన, 539 అతి సున్నితమైన కేంద్రాలుగా గుర్తించారు. ఎన్నికల నిర్వహణ కోసం 9,120 మంది పోలింగ్ సిబ్బందిని నియమించారు.

ఎన్డీఏ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా హరీష్ బాబు ప్రచారం

ధర్మవరం, దరువు న్యూస్: ధర్మవరం మున్సిపల్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జి హరీష్ బాబు సోమవారం పట్టణంలోని 16, 19, 11వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థులు కృష్ణాపురం రజియా బేగం, గుండా పద్మావతి, జూటూరు వెంకటేష్‌లతో కలిసి ఆయా వార్డుల్లో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని, పట్టణ అభివృద్ధికి కృషి చేసే నాయకులకు మద్దతు తెలపాలని కోరారు. వార్డుల్లో స్థానిక సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.అలాగే మున్సిపల్ చైర్మన్ పదవికి ఎన్డీఏ కూటమి తరఫున పోటీ చేస్తున్న పరిశే సుధాకర్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని హరీష్ బాబు విజ్ఞప్తి చేశారు. చైర్మన్, కౌన్సిలర్ అభ్యర్థుల విజయానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.ఈ ప్రచారంలో ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అవినీతిపై ఫిర్యాదులకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064

ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల, జిల్లా ఎస్పీ పి. జగదీష్

అనంతపురం దరువు న్యూస్: ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచం డిమాండ్లకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నంబర్ 1064పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ పి. జగదీష్ సూచించారు. ఈ మేరకు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ వివరాలతో రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ రెడ్డి, సీఐ హమీద్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు ఎవరైనా పనులు చేసిపెట్టేందుకు లంచం డిమాండ్ చేసినా, అవినీతికి పాల్పడినా ప్రజలు భయపడకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతిని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు పారదర్శకంగా ప్రజలకు అందాలంటే అవినీతి కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అవినీతికి సంబంధించిన సమాచారం తెలిసినప్పుడు మౌనంగా ఉండకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదుల కోసం ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫోన్ చేయవచ్చని వెల్లడించారు.అలాగే వాట్సాప్ నంబర్ 94404 40057 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని



తెలిపారు.అవినీతి నిర్మూలనకు ప్రజలకు అందుబాటులో ఉన్న ఫిర్యాదు మార్గాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించిన ఎస్పీ, అవినీతి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరారు.

పోలీసుల విధులు, ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన



పుట్టపర్తి, దరువు న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో సోమవారం పోలీస్ ఆయుధాలు, పరికరాల ప్రదర్శన (ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్) నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ అంకిత సురానా పర్యవేక్షణలో, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పోలీసు శాఖ విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, పరికరాలు, సాంకేతిక ఉపకరణాలను ప్రదర్శించారు. వాటి పనితీరు, వినియోగం, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల బాధ్యతలను అధికారులు విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు.ఫింగర్ ప్రింట్, క్లూస్ టీం, బాంబు డిస్పోజల్ (బీడీ) టీం, స్పెషల్ పార్టీ బృందాలు తమ విధులు, నేర పరిశోధనలో ఉపయోగించే పద్ధతులపై అవగాహన కల్పించాయి.ఈ సందర్భంగా ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుంచి 31 వరకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సమాజంలో పోలీసుల పాత్ర, విధులు, త్యాగాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.విద్యార్థి దశలోనే పోలీసుల బాధ్యతలు, ఆయుధాలు, భద్రతా వ్యవస్థల గురించి తెలుసుకోవడానికి



ఓపెన్ హౌస్ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల మాటలు నమ్మి మోసపోవద్దని, నేరాలకు పాల్పడే వ్యక్తులకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.కార్యక్రమంలో తెలుసుకున్న విషయాలను తల్లిదండ్రులతో పంచుకోవాలని తెలిపారు.అనంతరం ప్రొజెక్టర్ ద్వారా పోలీస్ అమరవీరుల త్యాగాలు, సేవలను వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ఐలు వెంకటేశ్వర్లు, వీరన్న, ప్రదీప్ సింగ్, ప్రసాద్ తదితర పోలీసు అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



కొత్తచెరువు దరువు న్యూస్: మండల కేంద్రంలోని వాల్మీకి సర్కిల్‌లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆర్. రెడ్డప్ప రెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, ఎంపీపీ అభ్యర్థి మహాలక్ష్మి సూరి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రటరీ పాదయాత్ర వాల్మీకి శంకర, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఎం. నారాయణ తదితరులు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి భారతీయ సంస్కృతికి ఎనలేని సేవలు అందించిన ఆదికవి అని కొనియాడారు. ఆయన రచించిన రామాయణం ధర్మం, సత్యం, మానవతా విలువలను బోధిస్తుందని పేర్కొన్నారు. వాల్మీకి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ కన్వీనర్, ఎంపీటీసీ ఆవుల రాము, లక్కీ కేశవ, బేల్దారి ఎల్లప్ప, డేరంగుల వెంకట్ రాముడు, ఆలకుంట్ల శ్రీనివాసులు, రామాంజనేయులు, ఆలకుంట్ల అశ్విని, హేమ, మనోహర్, దండగల శ్రీనివాసులు తదితర వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వాల్మీకి సంఘ ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు


మొదటి రోజు ప్రశాంతంగా నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం...

ధర్మవరం దరువు న్యూస: ఎంపీడీవో కార్యాలయంలో మొదటి రోజు ప్రశాంతంగా నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరిగిందని రిటర్నింగ్ అధికారులు లక్ష్మానాయక్, వెంకటేశు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 65 నామినేషన్లకు గాను సోమవారం 9 నామినేషన్లు అభ్యర్థులు ఉపసంహరించుకోవడమైనదని తెలిపారు. మంగళవారం రోజున సాయంత్రం మూడు గంటల వరకు అభ్యర్థులకు వారి యొక్క నామినేషన్లు ఉపసంహరించుకునే అవకాశం ఉందని ,ఈ అవకాశాన్ని అభ్యర్థులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీంతోపాటు రేపు సాయంత్రం మూడు గంటల లోపల సంబంధిత పోటీ చేసే అభ్యర్థులు వారి పార్టీ తరపున తప్పనిసరిగా బీఫామ్స్ అందజేస్తామని తెలిపారు.

పొరపాటు చేయొద్దు.. దౌర్జన్యపరులకు అవకాశం ఇవ్వద్దు

- అనంతపురంలో రెండున్నరేళ్ల పాలనను గుర్తుకు తెచ్చుకోండి
- కూటమి అభ్యర్థులకు ఓటేస్తే మళ్లీ భూకబ్జాలు, దోపిడీ పాలనే
- వైఎస్ఆర్సీపీకి పట్టం కట్టి అనంతపురాన్ని అభివృద్ధి చేసుకుందాం
- ఎన్నికల ప్రచారంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి
- మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తో కలిసి 48, 46 47 డివిజన్లలో ప్రచారం








అనంతపురం, అక్టోబర్ 26, దరువు న్యూస్ :

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అనంతపురం నగరంలో రెండున్నరేళ్లుగా భూదందాలు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు పొరపాటున కూటమి అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ దౌర్జన్యపరులకు అవకాశం ఇచ్చినట్టు అవుతుందని అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని 48, 46, 47 డివిజన్లలో మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో కలిసి ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు చింతకుంట మధు, ఖాజావలి, శ్రీనివాసరెడ్డిలకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి వైసీపీ హయాంలో జరిగిన మంచిని వివరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి పాలనలో కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిపోయాయని విమర్శించారు. ప్రజాప్రతినిధులు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి తమ వ్యక్తిగత ఆదాయం కోసం పరితపిస్తున్నారని దుయ్యబట్టారు. ఎక్కడా చూసినా మద్యం దందా కొనసాగుతోందని, అనంతపురంలో గంజాయి కూడా విచ్చల విడిగా లభిస్తున్న పరిస్థితి ఉందన్నారు. కూటమి పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ప్రజలకు వచ్చిందని, కార్పొరేషన్ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని కోరారు. జిల్లా కేంద్రమైన అనంతపురం నగరంలో దోపిడీ, భూ ఆక్రమణలు, డబుల్ రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని.. సామాన్య ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని తెలిపారు. రెండున్నరేళ్లుగా భూకబ్జాలు, దందాలు చేసిన వారి కుటుంబ సభ్యులే ఈ రోజు కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని తెలిపారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీ అభ్యర్థులకు ఓటు వేస్తే అవినీతికి తావిచ్చినట్టేనని అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో అనంతపురంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని గుర్తు చేశారు. మళ్లీ ఈ నగరం అభివృద్ధి పథంలోకి వెళ్లాలంటే మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్‌ను, కార్పొరేటర్లుగా వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో జెన్‌జీ యువతకు పెద్ద ఎత్తున అవకాశాలు ఇచ్చామని, వారందరినీ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అనంతపురం నగర ప్రజలకు తాము కాపలాదారులుగా ఉంటామని భరోసా ఇచ్చారు.










పామిడిలో పార్టీలకతీతంగా వాల్మీకి జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా

పామిడి, అక్టోబరు 26, దరువు న్యూస్ :

పామిడి పట్టణంలో వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఉమ్మడి జిల్లా ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా పామిడి వీరా వాల్మీకి మహర్షి చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజా నికి మార్గదర్శకమైన రామాయణ మహాకావ్యాన్ని అందిం చిన త్రి కాలజ్ఞాని వాల్మీకి మహర్షి అని కొనియాడారు. మహర్షి ఆశ యాలను ఆయన బోధించిన నైతిక విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వాల్మీకి సామాజికవర్గ అభ్యున్నతికీ వారి హక్కుల సాధనకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్సవాల్లో వాల్మీకి సంఘం మండల అధ్యక్షులు ఈశ్వరయ్య, ప్రముఖ నాయకులు బండి శివ, బోయ రామాంజినేయులు, నల్లప్ప, మోహన్, శ్రీరాములు, వాల్మీకి సంఘం ప్రతి నిధులు, యువకులు, వాల్మీకి సోదరులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



46వ డివిజన్‌లో ఊపందుకున్న సైకిల్ ప్రచారం



అనంతపురం, అక్టోబర్ 26, దరువు న్యూస్ :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 46వ డివిజన్‌లో సైకిల్ స్పీడు ఊపందుకుంది. ఇంటింటా ప్రచారం చేపట్టిన టీడీపీ అభ్యర్థి జానకమ్మ జోరందుకుంది. ప్రతి గడపలోనూ ఆప్యాయతతో పలుకరిస్తూ.. ఈసారి ఎన్నికల్లో నీకే మా ఓటు అంటూ డివిజన్ ప్రజలు దీవిస్తున్నారు. అనంతపురం నగరం అభివృద్ధి చెందాలంటే.. ఎన్డీయే ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. నగర సుందరీకరణ కూటమితోనే జరుగుతుందన్నారు. ఈ రెండున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కావున భారతీయ జనతా పార్టీ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ కమలం గుర్తుతోపాటు తన గుర్తు సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. మీ ఇంటి ఆడబిడ్డగా తనను దీవించాలని డివిజన్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కురుబ రాజా, హేమంత్, మంజునాథ్, సుమతి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

4వ డివిజన్లలో మేయర్ అభ్యర్థి
రమేష్ భార్య కరుణ ప్రచారం



అనంతపురం, అక్టోబర్ 26, దరువు న్యూస్ :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 4వ డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణతి ప్రచారంలో దూసుకుపోతున్నారు. సోమవారం జరిగిన వైసీపీ ప్రచారంలో ఆ పార్టీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ భార్య కరుణ, మాజీ మేయర్ వసీం, వేముల నదీం, జిల్లా మహిళా అధ్యక్షురాలు బిందెల శ్రీదేవిరెడ్డి, లీగల్ సెల్ నీరజ తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థి ప్రణతితోపాటు మేయర్ అభ్యర్థి భార్య కరుణ ప్రతి ఇంటికీ వెళ్లి ఈసారి ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్‌కు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంత నగరాభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గతంలో ప్రతి గడప వద్దకు అభివృద్ధి, సంక్షేమం వెళ్లిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో అరాచకాలు, అవినీతి, దౌర్జన్యాలు, కబ్జాలు పెట్రేగిపోయాయన్నారు. నగరంలో ప్రశాంత వాతావరణం ఉండాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో మేయర్ అభ్యర్థి అయిన తన భర్త సి.రమేష్‌గౌడ్‌తోపాటు వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వార్డు మైనార్టీ అధ్యక్షులు ఫకృద్దీన్, యువ నాయకులు సాయికృష్ణ యాదవ్, మైనుద్దీన్, ఖాజామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఐఓక్యూఎంలో 18 మంది విద్యార్థుల ఎంపికతో శ్రీచైతన్య ప్రభంజనం

అనంతపురం, అక్టోబర్ 26, దరువు న్యూస్ :

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫయర్ ఇన్ మ్యాథమెటిక్స్ (ఐఓక్యూఎం) 2026 మొదటి దశ పరీక్షలో శ్రీ చైతన్య ఏటీపీ 5 ఐపీఎల్, కో ఐపీఎల్ క్యాంపస్‌కు చెందిన 18 మంది విద్యార్థులు ఎంపికై అద్భుత విజయాన్ని సాధించారు. ఈ ఘనతతో విద్యార్థులు పాఠశాలకు గర్వకారణంగా నిలిచి, తమ గణిత ప్రతిభను జాతీయ స్థాయిలో చాటుకున్నారు. ఐఓక్యూఎం 2026 మొదటి దశలో ఎంపికైన ఈ 18 మంది విద్యార్థులు నవంబర్‌లో జరగనున్న ఆరఎంఓ పరీక్షకు అర్హత సాధించారు. ఈ విజయం విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల కృషికి, పాఠశాల యాజమాన్యం అందిస్తున్న ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలిచింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక అభినందన సభను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఓక్యూఎం 2026 మొదటి దశలో ఎంపికైన 18 మంది విద్యార్థులను అభినందించి, వారి విజయాన్ని ప్రశంసించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, యాజమాన్యం అందిస్తున్న సహకారం ఎంతో దోహదపడ్డాయని పాఠశాల ప్రతినిధులు పేర్కొన్నారు. 18 మంది విద్యార్థులు ఎంపిక కావడం పాఠశాల విద్యా ప్రమాణాలకు, నాణ్యమైన బోధనకు నిదర్శనంగా నిలిచింది. కార్యక్రమంలో రీజినల్ ఇన్‌చార్జి సమీన ఖాన్, ప్రిన్సిపాల్స్ నరేష్ కుమార్, విశ్వనాథ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, కోఆర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, కో ఐపీఎల్ ఇన్‌చార్జి శ్రీనివాస్ పట్నాయక్, ఐపీఎల్ ఇన్‌చార్జి జయచంద్ర, ఏఓ/టీ హరినాథ్ రెడ్డి, నాగరాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ఆరేళ్ల చిన్నారిపై కామాంధుడి లైంగిక దాడి

పామిడి, అక్టోబరు 26, దరువు న్యూస్ :

పట్టణంలో ఆదివారం నాగిరెడ్డి కాలనీకి చెందిన దూదేకుల షేక్షావలి అనే 40 ఏళ్ల కామాంధుడు ముక్కుపచ్చలారని అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. పట్టణంలో బేల్దారి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్న షేక్షావలి వీధిలో ఉన్న ఓ చిన్నారిని ఓ ఇంటి మీదకు తీసుకువెళ్లి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఇది చూసిన స్థానికులు కేకలు వేసి నిందితున్ని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ విషయంపై పామిడి పోలీసులు లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ముద్దాయిపై పోక్సో కేసు నమోదుచేసి అరెస్ట్ చేసి కోర్టు నందు హాజరు పరిచి రిమాండుకు తరలించారని సీఐ మనోహర్ తెలిపారు.



ఎన్నికల ఫిర్యాదులకు ప్రత్యేక వాట్సాప్ నంబర్ 9515117251

- బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైతే నిర్భయంగా ఫిర్యాదు చేయండి.. ఫిర్యాదులపై విచారణ

పుట్టపర్తి, అక్టోబర్ 26, దరువు న్యూస్ :

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ సూచించారు. మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రి యలో బెదిరింపులు, ఒత్తిళ్లు లేదా ఇతర ఎన్నికల సంబంధిత ఇబ్బందులు ఎదురైనప్పుడు ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను అందు బాటులో ఉంచినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరైనా అభ్యర్థులను బెదిరించినా, పోటీ నుంచి తప్పుకోవాలని ఒత్తిడి తెచ్చినా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇతర సమస్యలు ఎదురైనా 9515117251 వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. ప్రజలు, అభ్యర్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావచ్చని స్పష్టం చేశారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాస్తవాల ఆధారంగా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖకు సహకరించాలని ప్రజలకు, అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు.



Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.